ISSN 0971-278X

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

అక్టోబరు : 2011
వెల : రూ. 10/-

MODI'S HEADGEAR!




అహ్మదాబాదు- న్యూఢిల్లీ రహదారి

341

కథ : గూడూరి సీతారాం–లచ్చి
కరపత్రం : క్లాసికల్ భాష – ప్రజల భాష
ఇంటర్వ్యూ : కొడవటిగంటి కుటుంబరావు
స్మృతిగీతం : బజ్జాలికి దారెటో సెప్పండ్రీ...

## దిష్టిబొమ్మ 2

ఒక విచిత్రం సన్నివేశం
వీధుల్ని రంగస్థలం చేసి ఆక్రమిస్తుంది
ఓటర్లు జోకర్లై రంగస్థలాన్ని రక్తికట్టించి తెరమరుగౌతారు
మళ్ళీ ఓ రసబీభత్స నాటకం మొదలౌతుంది
కంటికి కనిపించి నోటికి అందని
అన్నం ముద్ద కోసం
దేహాన్ని పిడికిలి చేసి కొట్లాడుతున్న
ఆకలి కడుపులమీద డాలర్ బ్రాకెట్లాను
ఉసి గొల్పిన మాయల ఫకీరు
ఏడు సంద్రాల కావల కూర్చుని తమాషా చూస్తుంటాడు
ఖాళీ కడుపుల్ని సత్తుగిన్నెల్లా మలుచుకుని
బిళ్ళీఫుట్బాల్లా అన్నం మెతుకుమీదికి
ఎగబాకుతున్న వీళ్ళంతా ఎవరనుకుంటున్నావు?
ఈ ఇరవయ్యొకటో శతాబ్దం దిష్టిబొమ్మతో కలిసి
కనిపోలేస్తే రేపు శిలువ ఎక్కబోతున్న ఏసుక్రీస్తులు
దిష్టిబొమ్మ పన్నులతో జాటి జాటి అలసిపోతే
కళ్ళలో కన్నీళ్ళు ఇంకిపోతే
ఎవరూ బాధపడనక్కర్లేదు
ఏడ్చే కంప్యూటర్లున్నాయి తలా ఒకటి ముస్తైత్తుకుందాం
ఓ నా ఇరవయ్యొకటో శతాబ్దమా !
మా పాలిటి దరిద్రమా !
ఏ విదేశీ ఒప్పందపు అక్రమ సంబంధానికో పుట్టిన
సంకర జాతి పార్లమెంటు సుందరీ !
దున్నుకో
ఈ దేశాన్ని ఎలక్ట్రానిక్స్ కలల నాగళ్ళతో దున్నుకొని
స్టార్ టీ.వీ. లను పండించుకో
బడులే లేని పల్లెల్లో
పలకలు బలపాలు కరువైన బాల్యానికి
నీ సుకుమారపు కంప్యూటర్ చేతులతో
అ, ఆ లకు బదులు ఏ.బీ.సీ.డీ.లు నేర్పించు
పెడాలకంటిన నెత్తుర్ని
రాజ్యాంగం నుండి చించిన పేజీలతో తుడుచుకుని
జీవచ్ఛవాలను విసర్జిస్తూ చెప్పో
నేను ఏం మాట్లాడుతున్నానో
నీకు అర్థం కావటం లేదు కదూ!
కంప్యూటర్లకు కన్నీటి భాష అర్థంకాదు
ఎర్రకోట మీద దిష్టిబొమ్మ జెండా ఎగరేసినప్పుడే
నా దేశం గోడలు లేని జైలైంది.

దీర్ఘ కవిత

పి. లక్ష్మీసాగర్

పుస్తకంగా ప్రచురణ : 1995 (ఇంకావుంది)

పోరాట కవితలు - 4

## హరప్పా నగర ప్రేమికుడు

ఉర్దూమూలం
అహ్మద్ సలీమ్

ఇంగ్లీషు అనువాదం
ఫోసి శర్మ

మా నేలపై మేము సవతి కొడుకులం, సవతి కూతుర్లం
నల్లటివాళ్ళం, కుళ్ళులం, బానిసలం, పాకీవాళ్ళం
రోడ్లపైనున్న ఎండుగడ్డిపాటి విలువ కూడా లేనివాళ్ళం
వేలాది సంవత్సరాలుగా మమ్మల్ని మేం పోగొట్టుకున్నాం
భూస్వాములు, మతాధికారులు, వర్తక వ్యాపారులు,
బ్రాహ్మణులు
కళ్ళలోకి చూస్తూ మేమెప్పుడైనా ఎదురువచ్చామా?
నడినెత్తిన ఎండపడేటట్లు
తలెత్తుకుని హుందాగా ఎప్పుడైనా నడిచామా?
యువరాజులు, మతాధికారులు, పెత్తందార్లు అని మీరూ
నేరస్థులందరూ,
మా జ్ఞానాన్ని స్వర్గంలో దాచేశారు
శతాబ్దాలుగా మేం మరణాన్ని కౌగిలించుకుంటున్నాం...
మా కూతుళ్ళు, అక్కలు, భార్యలు
బ్రతుకుపై పరచిన తెల్లటి దుప్పట్లలాగ నలిగిపోయారు
రోజూ
మర్యాదస్థులైన, గౌరవనీయులైన మీరు
హంసతూలికా తల్పాలపై, మెత్తని పరుపులపై
మీరు:యువరాజులు, మతాధికారులు, పెత్తందార్లు
మేము: నల్లటివాళ్ళం కుళ్ళులం, బానిసలం
నిజమే. మా ఉషోదయాన్ని నల్లటి ముసుగు కప్పేసింది
కాని ఒక కవి - పేరు అహ్మద్
వీధుల్లోనూ గోడలనిండా రాస్తూ పోతున్నాడు
వినండి-రాస్తూ వున్నాడు
చీపురుకూ తుపాకీకి మధ్యగల అంతరాన్ని
తుడిచి పెట్టినపుడు మీరు మిగలరు
అపుడు ఉషోదయ కాంతులు మా పరమౌతాయి
ఉషోదయం మా గుండెలో గూడు కట్టుకుంటుంది
కవి కళ్ళల్లో చిరునవ్వుల్ని ఒలికిస్తుంది
గుర్తుంచుకో-కవులు మరణించవచ్చు
కాని వారి కళ్ళకు మాత్రం
ఏనాటికీ చావులేదు...ఏనాటికీ ...ఏనాటికీ...ఏనాటికీ

తెలుగు అనువాదం : కొత్తపల్లి రవిబాబు

visit us @ www.prajaasaahithi.com

జనసాహితి ప్రచురణ

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

సంపుటి : 35 సంచిక : 3 341 అక్టోబరు, 2011

గౌరవ సంపాదకుడు
నిర్మలానంద

ప్రధాన సంపాదకుడు
కొత్తపల్లి రవిబాబు
సంచారవాణి: 9490196890
ravibabujs@yahoo.co.in

జనసాహితి ప్రధాన కార్యదర్శి మారిన చిరునామా:
దివికుమార్,
divikumar1949@yahoo.com
8/28, సిమెంటు ఫ్యాక్టరీ పోస్టాఫీసు వెనుక,
లోటస్ ల్యాండ్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520 003
ఇల్లు: 0866-2538890 సెల్లు: 9440167891

రచనలు, పుస్తకాలు పంపవలసిన చిరునామా
పి.ఎస్.నాగరాజు,
సంపాదకుడు
7-15-17, న్యూ కాలనీ,
ప్రశాంతి విద్యానికేతన్ ఎదురుగా,
శ్రీకాకుళం-532001,
సంచారవాణి: 9441913829

| | |
|---|---|
| వ్యక్తులకు సం॥ చందా | రు. 120-00 |
| ఐదేళ్లకు | రు. 600-00 |
| పదేళ్ళకు | రు. 1000-00 |
| సంస్థలకు సం॥ చందా | రు. 200-00 |
| విదేశాలకు సం॥ చందా | 50 డాలర్లు |

చందాలు పంపవలసిన చిరునామా :
28-9-1, జలీల్‌వీధి,
అరండల్ పేట, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ-520002
ఫోన్: 98486 31604

**చందాలు, విరాళాలు**
మనియార్డర్లు, డి.డి.ల. ద్వారా పంపండి.
చిరునామా స్పష్టంగా తెలియ జేయాలి.
డి.డి.లపై 'ప్రజాసాహితి, విజయవాడ' అని రాయండి

ముఖచిత్రం : 'నరేంద్ర మోడీ' కళలు ; చిత్రం: దక్కన్ క్రానికల్ దినపత్రిక సౌజన్యంతో...
నాల్గవఅట్ట : మధ్యప్రాణ మధనం (కవిత) - ఈతకోట సుబ్బారావు

| | | | |
|---|---|---|---|
| ✦ సంపాదకీయం- | : కోరల విస్తరణలో మోడీత్వం! | | 3 |
| ✦ అక్షర నివాళి-25 | : నండూరి రామ్మోహనరావు | - సింగంపల్లి అశోక్‌కుమార్ | 48 |
| ✦ నివాళి | : ప్రొ॥ఆర్.ఎస్.శర్మ | - డా॥కె.యస్.కామేశ్వరరావు | 15 |
| ✦ కథలు | : లచ్చి | - గూడూరి సీతారాం | 9 |
| | మా శ్మశానం మాకు కావాలి | - భమిడిపాటి గౌరీశంకర్ | 33 |
| ✦ సంస్మరణ వ్యాసం | : మూలవాగులో పుట్టిన కథకుడు | - కందుకూరి రమేష్‌బాబు | 7 |
| ✦ వ్యాసాలు | : గ్రంథాలయోద్యమం - నాడు నేడు | - చోడవరం రామకృష్ణ | 13 |
| | : ప్రపంచీకరణ నేపథ్యంలో పత్రికా రచన | - సమత | 16 |
| | : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ పై | - డా॥ తక్కోలు మాచిరెడ్డి | 25 |
| | : అటువంటి దేశంపై జాలిపడండి | - ఎం.వి.క్రిష్ణయ్య | 27 |
| ✦ సమీక్ష | : కొత్త బతుకు (కథాసంపుటి) | - బి.వి.యన్.స్వామి | 41 |
| ✦ కవితలు | : శిఖా ఆకాష్(12), డా॥మానేపల్లి(19), డి.నటరాజ్, తమ్మినేని అక్కిరాజు(26) | | |
| | అనువాదాలు: నిర్మలానంద(35), రంగనాథరామచంద్రరావు(35), | | |
| | వెన్నా వల్లభరావు(2) | | |
| ✦ వ్యంగ్యం | : కూసింత బళ్ళారికి దారెటో సెప్పండ్రి నాయనా!- డి.ఆర్. ఇంద్ర | | 18 |
| ✦ ధారావాహిక | : శ్రామిక సాహిత్య వైతాళికులు-15 | | |
| | రిచర్డ్‌సన్ డీఫో, బర్న్స్: అప్టన్ సింక్లెయిర్ : అను : పార్థసారథి | | 36 |
| | అనువాద నవల : హిరోషిమా-5 | | |
| | రచన: రోమన్‌కిమ్-అను : కొడవటిగంటి కుటుంబరావు | | 20 |
| ✦ స్వీయచరిత్రలు-19 | : పడాల రామారావు 'అంతర్వాణి' | | 39 |
| ✦ శీర్షికలు | : సాహిత్య పత్రికల ప్రారంభ సంపాదకీయాలు -20 - కథ | | 38 |
| | ముప్పై సంవత్సరాలక్రితం ప్రజాసాహితి | | 24 |
| | బాలసాహితి- గురజాడవారి 'కన్యాశుల్కం' నుండి | | 29 |
| | మన తెలుగును రక్షించుకుందాం: జనసాహితి కరపత్రం(2008) | | 5 |
| | ఉత్తరాలు | | 32, 43 |
| | చైతన్యవాహిని | | 44 |
| | ఈ పుస్తకాలు అందాయి | | 46 |
| ✦ సంతాపాలు | : నండూరి రామ్మోహనరావు(14), గూడూరి సీతారాం(37) | | |
| | తుమ్మల వేణుగోపాలరావు(37) | | |
| ✦ ప్రకటనలు | : క్రాంతికార్‌పై దమనకాండను ఖండించండి | | 28 |
| | : ప్రజాసాహితి భవన నిధి | | 2 |
| ✦ ఇంటర్వ్యూ | : కొడవటిగంటితో చివరి ఇంటర్వ్యూ - టి.జి.ఆర్.ప్రసాద్ | | 30 |

డి.టి.పి., కవర్ కలర్ డిజైన్ : ప్రగతి గ్రాఫిక్స్, విజయవాడ

# ప్రజాసాహితి భవన నిధికి విజ్ఞప్తి

ప్రజలకు నిబద్ధమైన పత్రికను, అందులోనూ సాహిత్య పత్రికను యింత సుదీర్ఘకాలం నిర్వహించటంలోని సాధక బాధకాలను మీరు ఊహించగలరు, ఈ 34 ఏళ్ళ కాలంలో ఎన్నో (సాహిత్య) పత్రికలు వెలువడి, ఆగిపోయిన సంగతి కూడా మీకు తెలుసు, ఆర్థికస్తోమతవుండి కూడా 'భారతి' లాంటి పత్రికల ప్రచురణే నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కష్టనష్టాలతో 'ప్రజాసాహితి'ని ప్రతినెలా పాఠకులకు మొదటి వారంలో అందేటట్లు చేయడం వెనుకనున్న నిబద్ధ, నిర్మాణాత్మక కృషిని మీరు అర్థం చేసుకోగలరు.

గత 32ఏళ్ళుగా బెజవాడలో అద్దెకు తీసుకున్న రెండు గదుల కార్యాలయంలో 'ప్రజాసాహితి' తన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. చెదలతో, ఎలుకలతో పోరాడుతోంది. ఒకవైపు అద్దె పెరుగుతుండగా, మరోవైపు ముద్రణ సంబంధమైన పెరుగుదల ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇవన్నీ మా కృషికి తక్షణ సవాలుగా నిలిచాయి.

అభిమానుల, మిత్రుల సూచనలు, ఒత్తిడితో 34 ఏళ్ళ తర్వాత మొదటిసారిగా సరికొత్త అభ్యర్థన చేస్తున్నాం. బెజవాడలో కనీసం మూడు సెంట్ల స్థలంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ప్రయత్నం జరుగుతోంది. దానికి రూ. ఇరవై లక్షలుపైగా సమకూడాయి. ఇంకా పదిహేడు లక్షల రూపాయల నిధి అవసరమౌతుంది. ఈ భవనం 'ప్రజాసాహితి' కార్యాలయంగా వుంటుంది. రచయితలు, సాహిత్యాభిమానులూ, శ్రేయోభిలాషులు తరచు కలుసుకునే సభాస్థలంగా కూడా యిది వుంటుంది.

## రేపటికోసం

ఒక సామాజిక సంధియుగంలో జీవిస్తున్న మనం మారుతున్న సమాజంలో జారిపోతున్న విలువలతో రాజీపడలేక తరతమ స్థాయిలో సంఘర్షిస్తున్న మనం, మన భవిష్యత్తరాలకు పోరాడటానికైనా నిలబడే ఆధారం చూపాలి. కనుకనే ఈ సాహిత్యోద్యమానికి మీవంతు సహకారాన్ని అందించటానికి ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

మీ అభిమానమూ, అవకాశమూ అనుమతించిన మేర ఈ నిధికి మీ చేయూతనందించండి. మీ మిత్రుల దృష్టికి తెచ్చి ప్రోత్సహించండి ! ఈ నిధికి రూ. 1000/- పైన విరాళం ఇచ్చేవారి పేర్లు మీ ఆమోదం మేరకు ప్రజాసాహితిలో ప్రచురిస్తాం.

సంపాదకవర్గం

ప్రజాసాహితి

బెజవాడ
25.9.2011

# కిటకిటలాడే బస్సులో

హిందీమూలం : కిరణ్ అగర్వాల్

**కవిత**

నా కుమారుడు
కళ్లైనా తెరవని పసిగుడ్డు
ఉక్కిరి బిక్కిరౌతున్నాడు-కిటకిటలాడే బస్సులో
తిప్పుతున్నాడు తల ఇటు-అటు పదేపదే
కించిత్తు శ్వాస తీసుకోవటం కోసం

నా కుమారుడు
నేర్చుకుంటున్నాడు జీవితంలో సంఘర్షణని-
కిటకిటలాడే బస్సులో

వాడు మూల్గుతున్నాడు, పిడికిలి బిగిస్తున్నాడు-
ముదనష్టపు చేతులు
నన్ను తాకటానికి ప్రయత్నిస్తుంటే
వాడు తొందరపడుతున్నాడు-
త్వరగా బయటకువచ్చి ఆ చేతుల్ని మట్టు పెట్టాలని
వాడు ఊగిపోతున్నాడు-
ఇప్పుడే పొట్టనుంచి బయటకు వచ్చి
అమ్మవైపు చెడ్డ దృష్టితో చూస్తున్న కళ్లను పొడిచెయ్యాలని
వాడు దూకుతున్నాడు-

వాళ్ల ప్రవర్తనకి సరైన గుణపాఠం నేర్పి తీరతాడు
అమ్మ ఆత్మగౌరవం కాపాడి తీరతాడు!

**అనువాదం : డా॥ వెన్నా వల్లభరావు**

❖

**ఆన్‌లైన్‌లో విరాళాలు పంపేవారు**
**కెనరాబ్యాంకు, గవర్నర్ పేట, విజయవాడ**
**ప్రజాసాహితి పేరుతో గల**
**"అకౌంట్ నెం. 0680101004936 కు**
**పంపించి మాకు తెలియజేయగలరు.**
**సంచారవాణి : 94901 96890**

సంపాదకీయం

# కోరల విస్తరణలో మోడీత్వం!

## "ఐ క్రేవ్ యువర్ మెర్సీ" గురజాడవారి గిరీశం ఆక్రోశించాడు

"కరుణించమని మిమ్మలను నేను వేడుకొంటున్నాను" గుజరాతు ముఖ్యమంత్రి నరేంద్రమోడీ అర్థిస్తున్నాడు.
"ట్రూ రిపెంటెన్స్‌కి ట్వెంటిఫోర్ అవర్స్ చాలదా అండీ" గిరీశం ప్రశ్నించాడు.
"నా పైన ఒక్క ఎఫ్.ఐ.ఆర్. లేకపోయినా, 10 ఏళ్ళుగా నన్ను హంతకునిగా దుష్ప్రచారం గావించటాన్ని ఇప్పటికైనా ఆపరా?" మోడీ మండిపడ్డాడు.
"దయ్యాలు వేదాలు వల్లించినట్లు" అనే మన పాత సామెత అరిగి పోయి చాలా కాలమయింది. దానికి బదులు మరొకటేది వస్తుందా అని ఎదురు చూస్తున్న తరుణంలో "మోడీకి సద్భావన కలిగిందిట!" అయితే "కడుపులో లేనిది కౌగలించుకుంటే వస్తుందా?" అన్నట్లు అతనిది పశ్చాత్తాపం లేని ప్రాయశ్చిత్తమై పోయింది. పూర్‌ఫెలో గిరీశంకు, ఒకే దెబ్బకు రెండు పిట్టలు (టూబర్డ్స్ ఎట్ ఒన్ షాట్) మాత్రమే! మోడీది మాత్రం అయిదువేళ్ళతో ఐదు ఈగల్ని పట్టుకోవటం.

2002లో గోధ్రా సంఘటన సాకుతో ఆ రాష్ట్ర ముస్లిం ప్రజానీకంపై, స్త్రీ, బాల, వృద్ధులనే విచక్షణ కూడా లేకుండా అత్యంత క్రూరంగా 'జాతి నిర్మూలనా' (జెనొసైడ్) పద్ధతులకు పాల్పడిన ఘోరదురంతాలకు ఊతమిచ్చిన ఆనాటి గుజరాతు ముఖ్యమంత్రి నరేంద్రమోడీ సంఘపరివార శక్తులూ దాన్ని ఒక ప్రయోగమన్నారు. అధికారం పొందటానికి బాబ్రీ మసీదు విధ్వంసాన్ని వొక సాధనంగా చేసుకుని, పొందిన అధికారాన్ని నిలబెట్టుకోవటానికి గుజరాత్ లాంటి చోట జాతినిర్మూలనా ప్రయోగం నిర్వహించారు. తద్వారా ఆ రాష్ట్రంలో భయోత్పాతాన్ని సృష్టించారు. బహుళ జాతి కంపెనీల, బడా పారిశ్రామికాధిపతుల పెట్టుబడిదారీ దోపిడీని ప్రశ్నించే, నిరసించే శ్రామిక ఉద్యమ పక్షపు కనీస అడ్డును కూడా లేకుండా చేసుకున్నారు. ఆ విధంగా పారిశ్రామికాధిపతులకు నిరంకుశంగా లభించిన యదేచ్ఛ ద్వారా సాధించిన అభివృద్ధిని చూపి ఇప్పుడు గుజరాతును ఒక నమూనాగా రంగం మీదకు తెచ్చారు. గుజరాతు గాయాల్ని మరచి పొమ్మన్నారు. తాను మారు మనువు పొందానన్నట్లు మోడీ ప్రచారపు హోరుతో దేశాన్ని ముంచెత్తాడు. ప్రజలు సద్భావనతో మోడీని ప్రధానిని చేసేందుకుగాను, దేశాధికారాన్ని తిరిగి తమకు అప్పగించమని భాజపేయులు ముచ్చటగా మూడురోజుల సరికొత్త రాజసూయం చేశారు.

రామాయణంలో సీతమ్మ వారిని కనుగొనటానికి లంకకు చేరిన హనుమంతుడికి అక్కడి వనాలూ, రాజప్రసాదాలూ, స్త్రీల అలంకారాలూ కన్ను గుట్టేంతగా ఈర్ష్యను కలిగించాయట! అలాంటి రావణ రాజ్యాభివృద్ధిని మాత్రమే చూచి, వాని దుష్కృత్యాన్ని విస్మరించమనటం ఎలా వుంటుందో, గుజరాతురాష్ట్రం సాపేక్షంగా సాధించిన 'మెరుగైన అభివృద్ధి'ని (ఆర్థికాభివృద్ధిలో సాంప్రదాయకంగా కూడా అది మెరుగైన స్థానంలో వుండేది) చూపి, తన ఫాసిస్టు నేరాల్ని కప్పిపుచ్చు కోవాలని మోడీ చాలా తిప్పలు పడుతున్నాడు.

'గుజరాతు 2002' ఘటనల పట్ల ఆనాడు ప్రపంచ వ్యాపిత నిరసన వచ్చింది. ఎన్.డి.ఎ. పక్షంలో ఆనాటి భాగస్వామి చంద్రబాబునాయుడే మోడీ రాజీనామాను డిమాండు చేశాడు (తర్వాత తూచ్ అని ఒకసారి మళ్ళీ తూచ్...తూచ్ అని ఇంకోసారి అన్నాడు...అది వేరే విషయం) అప్పటి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇలా చెప్పింది. "గోధ్రా దురంతానికీ, తదనంతర హింసా కాండకూ, విధ్వంసానికి దారితీసిన పరిస్థితులను పసిగట్టటంలోనూ, తగు చర్యలు తీసుకోవటంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కమీషన్ చెప్పక తప్పటం లేదు." (1-4-2002) సుప్రీం కోర్టు మాజీ జస్టిస్ కృష్ణయ్యర్ కమిషన్ ముందు, మోడీ ప్రభుత్వంలోని మంత్రివర్గ సభ్యుడు పాండే "ఫిబ్రవరి 27రాత్రి (గోధ్రాలో మనుషులతో సహా రైలు పెట్టె కాలిపోయిన రోజు) ముఖ్యమంత్రి మోడీ జరిపిన సమావేశం సందర్భంగా పోలీసు అధికారులను బెదిరించి, "ఫిబ్రవరి 28న జరపబోయే బంద్ సందర్భంగా మీరేమీ జోక్యం చేసుకోవద్దు. పరివార్ కార్యకర్తలకు అడ్డురాకండని" అదేశించినట్లు సాక్ష్యమిచ్చాడు. ఆ తరువాత పాండే ఒక బూటకపు ఎన్‌కౌంటర్లో హతుడైనాడు. సుప్రీంకోర్టు కూడా గుజరాతు ప్రభుత్వపు సిగ్గులేని పక్షపాతాన్ని తీవ్రంగా నిరసించింది. ఆఖరికి ఆనాటి దేశ ప్రధాని

వాజపేయి తన రహస్యలేఖలో మోడీని "రాజధర్మాన్ని విస్మరించిన వాడిగా" పేర్కొన్నాడు. బహిరంగంగా మాత్రం విదేశాలకు ఏ మొఖం పెట్టుకుని వెళ్ళేదని వాపోయాడు. గుజరాతులో మోడీ ప్రభుత్వపు నిర్వాకాన్ని అనేక యితర దేశాలుకూడా ఖండించాయి. ఆ రోజుల్లో మోడీ అమెరికా పర్యటనకు వెళ్ళాలని ప్రయత్నించగా, అమెరికా ప్రభుత్వం వీసాను యివ్వ నిరాకరించింది.

కళాకారిణి మల్లికా సారాభాయి (అణు శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయి-కళాకారిణి మృణాళినీ సారాభాయి కూతురు) లాంటి ఉదార లౌకిక వాదులు 2002లో 'గుజరాతు గాయం' బాధితులకు మానవీయ సహాయం చేయ సంకల్పించినా, హిందుత్వ శక్తులు ఆమెపై దాడి చేశాయి. తప్పించుకుని తాత్కాలికంగా అమెరికా వెళ్ళిపోయింది. ఒక లాయరు ద్వారా కేసు పెడితే ఆమె లాయరుకు 10 లక్షలరూ॥ లంచం యిచ్చి కొనేయమని మోడీ చెప్పినట్లు ఆయన సహచర మంత్రే బయటపెట్టాడు.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ పట్ల మోడీ 'హిందుత్వ' ప్రభుత్వానికి ఏమాత్రం వ్యతిరేకత లేదు. ప్రస్తుత భారత దేశపు ఆర్థిక-రాజకీయ సంక్షుభిత పరిస్థితులలో కాంగ్రెసు, బి.జె.పి. పాలకుల అవినీతి పర్వాలు పెద్దపెట్టున బద్దలవుతున్న నేపథ్యంలో అమెరికాకు చెందిన "అమెరికన్ కాంగ్రెషనల్ రీసెర్చి సర్వీస్ నివేదిక" మోడీపై ప్రశంసల జల్లు కురిపించటంతో మోడి భవిష్యత్తు ప్రధాని అవటానికి అమెరికా పెద్దలు సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం సాగించుకుంటున్నారు. ఇంతలో మాజీ ఎం.పి; ఎహసాన్ జాఫ్రి మరొక 68 మంది హతులైన కేసొకటి సుప్రీంకోర్టుకు వెళ్ళింది. మోడీ అందులో నేరారోపణలనెదుర్కొంటు న్నాడు. దిగువస్థాయి కోర్టులలో విచారణ (ట్రయల్) జరపమని కింద కోర్టుకు సుప్రీంకోర్టు దానిని బదలీ చెయ్యటాన్నే, మోడీకి క్లీన్ ఛిట్' యిచ్చినట్టుగా మోడీ బృందం సంబరాలు చేసుకుంటోంది.

బలవంతుల నుండి బలహీనులను, మెజారిటీ నుండి మైనారిటీని రక్షించాల్సిన రాజ్యం, తన యంత్రాంగాన్ని హిందుత్వ శక్తుల దురాగతాలకు సహకరించే వారిగా మోడీ మార్చాడు. పోలీసు, న్యాయశాఖలను, పాలనా యంత్రాంగాన్ని హిందుత్వ శక్తుల అభీష్టానికనుగుణంగా నడిచేట్లు చేశాడు బాధితుల ఫిర్యాదులను స్వీకరించేవారే లేని పరిస్థితిని కల్పించిన తర్వాత మోడీ మీద కేసులనెవరు నమోదు చేస్తారు? న్యాయ విచారణ ప్రక్రియకు చట్టబద్ధ అవకాశాలు లేని విధంగా, పచ్చి ఫాశిస్టు పద్ధతులలో వ్యవహరించిన తర్వాత ముఖ్యమంత్రి మోడీ మీద ఒక్క కేసు కూడా నమోదు కాని మాట నిజమే! ఇక 10 సం॥లుగా అతడ్ని ఆడి పోసుకుంటున్నారన్న మాటలకు అర్థమేమిటి?

తన 3 రోజుల హైటెక్ నిరాహార దీక్ష (ఎ.సి. హాలు-సుమారు 55 కోట్ల ఖర్చు) సందర్భంగా దేశవ్యాపితంగా పత్రికలలో యిచ్చిన ప్రకటనల ద్వారా గుజరాతు గాయాలకు తాను తల్లడిల్లి పోయినట్లు మోడి చెప్పుకున్నాడు. కుల తత్వం, మతతత్వం దేశానికి పట్టిన పీడలన్నాడు. ఆహా ఎంత తీయటి ప్రకటనలు! హిట్లరు ఆత్మహత్య చేసుకోకుండానూ, ముస్సోలినీ తన దేశప్రజానీకపు రాళ్ళ దెబ్బలకు చచ్చిపోకుండాను బతికివున్నా యిలా చెప్పలేకపోయేవారేమో!!

నరేంద్రమోడీకి సద్భావన కలిగి తన పాత తప్పులను క్షమించమని వేడుకుంటున్నట్లు కొందరు అతని దీక్షకు వ్యాఖ్యానం చెబుతున్నారు. కానీ తాను చేసిన ఒక్క చిన్న నేరాన్ని కూడా అతను ఒప్పుకోక పోగా, తానే కనుక నేరం చేసి వుంటే ఉరితీయమని ఎదురు దాడికి దిగుతున్నాడు. అతనెప్పుడూ సద్భావనతోనే ఉన్నానంటున్నాడు. కనుక అతని కంటూ కలిగే సరికొత్త సద్భావనేమీ లేదు. మరి అది ఎవరికవసరం? ప్రజలకేనన్నమాట! ఆయన్ను నేరస్తుడిగా చూచే తత్వాన్ని వీడి సద్భావనతో ప్రజలు ఆయన స్వాదుతత్వాన్ని గ్రహించుకోవాలన్నమాట! **"అధికార మదాంధతకు వ్యతిరేకంగా మానవులు సాగించే పోరాటం, మతిమరుపుకు వ్యతిరేకంగా జ్ఞాపకశక్తి చేసే పోరాటమై వుంటుంది"** అనే సూక్తిని మనం తోడు తెచ్చుకుంటే... ఆనాటి "గుజరాతు గాయా"ల్ని, అందుకు బాధ్యులైన హంతక ముఠాలను మతోన్మాద రాజకీయులను పూర్తిగా మరిచి పొమ్మనీ, అదే సద్భావన అనీ నరేంద్ర మోడీ ప్రజలకు బోధిస్తున్నాడన్నమాట. ఇది నక్క పులి చారలను వేసుకోవటంకాదు. పులి తనకు చారలు లేవని నమ్మచాటటం!

స్వయంగా తన రాజ్యం చేత బూటకపు ఎన్‌కౌంటర్లు, కేసుల నమోదు నిరాకరణలు చేయించటమేకాక చట్టబద్ధతకు కట్టుబడిన అధికారులను సాటి మంత్రులను కూడా మోడీ ప్రభుత్వం సహించలేక పోయింది.కక్షసాధింపు చర్యలకు గురిచేసినా తనకు పశ్చాత్తాపం లేకున్నా ప్రజల్ని మరచి పొమ్మంటోంది.

రాచరిక యుగంలో లాగా ప్రజాస్వామిక యుగంలో అధికారాన్ని సాధించటానికీ, నిలుపుకోవటానికీ, సింహాసనం మెట్లు ఎక్కటానికీ కేవలం భుజబలమూ ఆయుధ బలం చాలవు. ప్రజల మనోభావాలను గెలుచుకోవాలి. బురిడీలో నైపుణ్యం సాధించాలి. ప్రక్కదారి పట్టించాలి. తమ దుశ్చర్యలను ప్రజలు మరచిపోయేట్లు చెయ్యాలి. హిట్లర్ ప్రచార విభాగపు మంత్రి గోబెల్స్ లాగా ఊదర ప్రచారం మీద ఆధారపడాలి. గుజరాతు గాయాల్లాంటి పీడకలల్ని ప్రజలందరూ మరచిపోయేట్టు చేయాలి

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ శక్తులు దళారీ పారిశ్రామికులు మోడీ పట్ల ఎటూ సద్భావన (మంచి అభిప్రాయం)తోనే వున్నారు. ఇక సద్భావన కలగాల్సింది ప్రజలకేనట!! ముఖ్యంగా దేశవ్యాపితంగా వున్న మైనారిటీలకు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకూనట!! ఇదే ప్రస్తుత కాలపు విస్తరింపజూస్తున్న ఫాసిస్టు మోడీత్వం!!

❖

మన తెలుగును రక్షించుకుందాం

# భారత ప్రజల భాషలన్నిటినీ అభివృద్ధి పర్చాలి! ప్రజల భాషల్లోనే విద్య-పరిపాలన సాగాలి!

*"మాతృభాషలో విద్య అంటే అన్య భాషాద్వేషం కాదు. మానవ విజ్ఞానం ఏ భాషలో వున్నా స్వంతం చేసుకోవలసిందే. మాతృభాష ద్వారానే అది జాతి జనులకు అందచేయటం శాస్త్రీయ మార్గమని అనేక జాతుల ప్రజలు ఋజువు చేశారు"*

(ప్రజాసాహితి 184వ సంచిక ఫిబ్రవరి 1997 సంపాదకీయం "ఇంగ్లీషు భాషా బానిసత్వానికి వ్యతిరేకంగా మళ్ళీ ఉద్యమించాలి" నుండి)

**రాష్ట్ర** విభజన తప్పదేమోననే వాతావరణం మధ్యన, దాని 52వ అవతరణ దినోత్సవం కానుకగా కేంద్రప్రభుత్వం తెలుగు, కన్నడ భాషలకు కూడా "క్లాసికల్ లాంగ్వేజ్" హోదాను బహూకరించింది. అదీ షరతులతో కూడిన ప్రకటనగా! ఈ బహూకరణ అనర్హమంటూ మద్రాసు హైకోర్టులో దాఖలైన అభ్యంతరమనే గండాన్నుండి గట్టెక్కగలిగితే ఈ హోదా అమలులోకి రావచ్చు. ఈ ప్రాచీన హోదా కొందరు భాషాభిమానుల్లో ఆనందోత్సాహాలు కలిగించింది. 2002వ సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా వుండగా జాతీయ క్రీడలను హైదరాబాదులో నిర్వహించి, ఇతర రాష్ట్రాల క్రీడాకారుల్ని డబ్బుతో మన రాష్ట్రం తరపున ఆడించి అత్యధిక పతకాలను సాధించి పెట్టినప్పుడెంతటి కృత్రిమోత్సాహం లభించిందో, దాదాపు యిప్పుడీ "ప్రాచీన హోదా"బహూకరణ కూడా అటువంటి ఉత్సాహమే కల్గించిందనవచ్చు.

ప్రాచీనభాషా గుర్తింపును హోదాగా భావించేవారు, ఒక భాష వికసించటానికి అనేక వేల సంవత్సరాల పరిణామక్రమం వుంటుందన్న చారిత్రక సత్యాన్ని పట్టించుకోవటం లేదు. కొన్ని భాషలు వికసించలేక పోవటానికి, ఆయా భాషాజాతుల అభివృద్ధికి ఆటంకం కలగటానికి, వర్గసమాజంలోని అసమానత్వాలు, ఆధిపత్య శక్తుల అణచివేతలు లాంటి వ్యవస్థీకృత కారణాలను పరిగణనలోనికి తీసుకోవటం లేదు. చరిత్రలో జరిగిన లోటుపాట్లను అక్కడికెళ్లి సరిదిద్దలేము కానీ, ప్రజాస్వామిక దృక్పథంతో వ్యవహరించటంద్వారా నేటికైనా వాటి రక్షణకూ, వికాసానికీ తోడ్పడవచ్చు. దేశంలోని సాపేక్షంగా అభివృద్ధిచెందిన జాతుల భాషలకు, వాటికంటే వెనుకబడిన తెగల భాషలన్నిటి అభ్యున్నతికీ చేయూత నివ్వాల్సిన కేంద్రప్రభుత్వం, గుర్తింపుపొందిన 'క్లాసికల్' భాషలకు మాత్రమే ప్రత్యేక ఆర్థిక నిధులను, సహకారాలనందిస్తామనటం...మిగతా భాషలపట్ల వివక్షను చూపటమే. ఇలాంటి ధోరణులను ప్రజాస్వామిక వాదులైన తెలుగువారు కూడా ఆమోదించకూడదు.

ప్రాచీన సాహిత్యం గల భాషలను 'క్లాసికల్'గా గుర్తిస్తామనటంలో కూడా అసంగతముంది. దాదాపు ఈనాటివరకూ సాహిత్యం లిఖితం కాకుండా మౌఖికంగా ఉన్నదే ఎక్కువ. జానపదులు, గ్రామీణులు, చదువుకు దూరం చేయబడినవారు సృజించిన ఈ సాహిత్యాన్ని లల్లాయి పదాల కిందనో, రసహీనమైనదనో తృణీకరించి విస్మరించిన గత చరిత్రకు నేటి 'క్లాసికల్' నిర్ణయం ఆమోదముద్ర వేసినట్లవుతుంది. గత కాలపు అసమానత్వాలను కొత్తరకంగా కొనసాగిస్తున్నట్లే అవుతుంది.

భాషాసాహిత్యాల పరిణామక్రమంలో అవి లిఖిత రూపాన్ని పొందటం గుణాత్మక అభివృద్ధి అనటంలో సందేహం లేదు. కానీ అలా పొందటమన్నది ఒక భాషాచరిత్ర క్రమాన్ని అర్థంచేసుకోవటానికి సామాజిక పరిణామాలను గ్రహించటానికీ వినియోగించాలే తప్ప, అదే కారణంగా విశేషగౌరవాన్ని కల్పించటం, కల్పించకపోవటం సరైన విధానం కాదు. పంజాబీలాంటి భాషలు స్వంత లిపిని, లిఖిత సాహిత్య రూపాన్ని ఇంకొంతముందుగా పొందలేకపోవటం వెనుక ఆ సమాజాలు ప్రశాంతతకు తావులేనంతగా యుద్ధాల నడుమ చిక్కుకున్నాయనే చారిత్రక వాస్తవాన్ని గ్రహించకుండా; అనేక గిరిజన తెగల భాషలు వెనుకబడి వుండటానికి గల కారణాలను సామాజిక అసమానత్వాలలో చూడకుండా ఎలా అర్థంచేసుకోగలం? ప్రజాస్వామిక ప్రభుత్వాలు సమస్త భాషల అభివృద్ధికీ, వికాసానికీ పూచీ పడాలి. వెనుకబడిన వాటిపై అనారోగ్యం పాలైన బిడ్డపట్ల చూపే ప్రత్యేక శ్రద్ధను పెట్టాలి.

తెలుగు భాషకు 'క్లాసికల్ హోదా' రావాలని గాఢంగా కోరుకున్న భాషాభిమానులను కూడా అర్థంచేసుకోవాల్సే వుంది. గత 30 ఏళ్లుగా మరీ ముఖ్యంగా ప్రపంచీకరణం ద్వారా సాగుతున్న సాంస్కృతిక సామ్రాజ్యవాదపు దాడి ఫలితంగా తెలుగుభాష ఉనికి, అభివృద్ధిపట్ల ఆవేదన చెందాల్సిన దారుణ పరిస్థితులు దాపురించాయి. నూతన తరాలు మాతృభాషలో విద్య కూటికీ, గుడ్డకీ పనికొచ్చేది కాదని తలుస్తున్నాయి. అసలీ దేశంలో, రాష్ట్రంలో కర్మకాలి పుట్టామనీ, గతిలేక బతుకుతున్నామనీ భావిస్తున్నాయి. ఈ క్షీణ సాంస్కృతిక పరిస్థితులు మాతృభాషాభిమానుల్ని, జాతీయాత్మాభిమానుల్ని తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. దిక్కుతోచ నివ్వకుండా చేస్తున్నాయి. నిజానికి దీని అసలు నేరస్తులు నాటినుండి నేటిదాకా కేంద్రంలో రాష్ట్రంలో అధికారాన్ని వెలగబెడుతున్న రకరకాల జెండాల వినాయకులే! ప్రపంచబ్యాంకు షరతులకు తలవొగ్గి విద్యా

*"ఆయా చారిత్రకకాలాల్లోని ఒకానొక జాతియొక్క ఆర్థిక- రాజకీయ- సామాజిక జీవన సంబంధాల, ఆత్మిక-భౌతిక అనుభూతుల, శాస్త్రవిజ్ఞాన నిధుల, సాహిత్య కళాసంపదల సమాహారమే దాని సంస్కృతి! ఆ జాతి భాష ఆ సంస్కృతికి జీవగర్ర!!"*

(31-10-2002 నాటి జనసాహితి కరపత్రం "భాష - సంస్కృతి -ఉద్యమం" నుండి)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=434**